## విద్యార్థిని మృతి పై పూర్తిస్థాయిలో విచారణ చేయాలి

**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 21, ప్రభాతవార్త**



నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం, కృష్ణాపురం గ్రామంలోని జవహర్ నవోదయ విద్యాయంలో జరిగిన బాలిక మరణ ఘటనపై తక్షణ క్రిమినల్ డిపార్ట్మెంటల్ దర్యాప్తు చేయాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా కలెక్టర్కి వినతి పత్రం అందజేశారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు దామా అంకయ్య మాట్లాడుతూ నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం, కృష్ణాపురం గ్రామంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో చదువుతున్న 14 ఏళ్ల బాలిక హాస్టల్లో అనుమానాస్పద పరిస్థితుల్లో మరణించిన సంఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలి హాస్టల్లో నివసిస్తున్న బాలిక ఆత్మహత్య చేసుకున్నట్లు పాఠశాల అధికారులు తెలిపినప్పటికీ, సంఘటనకు సంబంధించిన వివరాలు అనేక అనుమానాలను రేకెత్తిస్తున్నాయి. గత కొంతకాలంగా కొంతమంది విద్యార్థులు మరణించడం వల నబాలిక మరణం చుట్టూ ఉన్న పరిస్థితులు విద్యాసంస్థ నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపం, మానసిక వేధింపులు లేదా ఒత్తిడి వంటి అంశాలకు సంబంధించిన తీవ్ర అనుమానాలను కలిగిస్తున్నాయి. పాఠశాల యాజమాన్యం తల్లిదండ్రులకు అందించిన సమాచారం అస్పష్టంగా ఉండటం, ఒక్కదానికి మరోటి సరిపోకపోవడం మరింత సందేహాలను పెంచుతోంది. పోస్టుమార్టం సమయంలో కూడా లేడీ డాక్టర్ లేకుండా నిర్లక్ష్యంగా మగ డాక్టర్ తోనే పోస్టుమార్టం నిర్వహించారని బాలిక తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. వరుస మరణాలతో అక్కడ చదువుతున్న పిల్లల తల్లిదండ్రులు ఆందోళన గురవుతున్నారు. విద్యార్థుల భద్రతపై ఆందోళన గురవుతున్న తల్లిదండ్రులు తమ పిల్లల్ని స్కూల్ నుండి తీసుకువెళ్లిపోతున్నారు. నేటి బాలలే రేపటి పౌరులని చెప్తున్నా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని భవిష్యత్తులో ఇటువంటి మరణాలు జరగకుండ ని పక్షపాతంగా విచారణ జరిపి బాధితులపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యామాల మధు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిరాజ్, షన్వాజ్, ఏఐటీయూసీ నాయకులు ముక్తియార్, జిల్లా సమితి సభ్యులు షాజహాన్, అహమద్, రియాజ్, మునివర్ తదితరులు పాల్గొన్నారు.

## బేటీ బచావో - బేటీ పడావో పై అవగాహన

**నెల్లూరు సిటీ, నవంబర్ 21, ప్రభాతవార్త**



నెల్లూరులోని జాకీర్ హుస్సేన్ నగర్ హై స్కూల్లో బేటీ బచావో - బేటీ పడావో పై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళ, శిశు సంక్షేమ శాఖ సాధికారత అధికారిణి ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. హేన సుజన్ ఆదేశాల మేరకు, జాకీర్ హుస్సేన్ నగర్ హై స్కూల్లో 8వ,9వ,10వ తరగతుల విద్యార్థు లకు ఈ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు గుడ్ టచ్ - బ్యాడ్ టచ్, పిల్లల హక్కులు, పిఓసిఎస్ఓ చట్టం, చైల్డ్ మ్యారేజ్ నిషేధ చట్టం, అలాగే ముఖ్యమైన ప్రభుత్వ హెల్ప్లైన్ నంబర్లు గురించి సమగ్రంగా సఖి వన్ స్టాప్ సెంటర్ లీగల్ అడ్వకేట్ ఎం. ప్రశాంతి వివరించారు. సచివాలయ సిబ్బంది, వార్డు వెల్ఫేర్ సెక్రటరీ థామస్, మహిళా పోలీసులు జి.ప్రభావతి, ఎస్.కె.నాగిని, అలాగే పాఠశాల హెడ్మాస్టర్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకోసం పాటు పడే నేత ఒక్క సోమిరెడ్డే

**మనుబోలు నవంబర్ 21 ప్రభాతవార్త**



రైతుల సంక్షేమం కోసం పాటుపడేది తమ నాయకుడు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డి ఒక్కడేనని టిడిపి మండలాధ్యక్షులు పొన్నూరు రామకృష్ణయ్య అన్నారు. మనుబోలులో శుక్రవారం విలేఖర్ల సమా వేశం లో మాట్లాడారు. చిట్టచివరి ఆయకట్టు వరకు సాగునీరు చాలక రైతులు అవస్థలు పడుతుంటే తెలుగుగంగ నీళ్ళు బండేపల్లి కాలువకు అందేలా చర్యలు తీసుకున్నారన్నారు. బండేపల్లి బ్రాంచ్ కాలువకు దేగపూడి వద్ద కండలేరులో కలిపేందుకు టెంటర్లు పిలిచి తమ నాయకులు పనులు ప్రారంభిస్తే మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్రెడ్డి అడ్డుకున్నాడని ఆరోపించారు. కండలేరులో తక్కువ నీరు ఉన్న పంటలు పండించిన ఘనత సోమిరెడ్డిదే అన్నారు. ఎక్కు నీళ్ళు ఉన్న పంట వేయవద్దని చెప్పిన వారు ఎవరో రైతులకు తెలుసునన్నారు. కండలేరులో ఒకటిన్నార టిఎంసి నీటి సామర్థ్యాన్ని రెండున్నార టిఎంసిలకు పెంచి కండలేరు ఆయకట్టు రైతులకు మేలు చేశామని చెప్పుకోవడం బాధాకరమన్నారు. అనంతరం ఎఎంసి చైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి మాట్లాడుతు రైతులంటే ఏమిటో వ్యవసాయం ఏమిటో తెలియని వ్యక్తి కాకాణి గోవర్ధన్రెడ్డి అని ఆరోపించారు. దేగపూడి కాలువను మంజూరు చేయించి నాలుగు కోట్ల పనులు చేయిస్తే వాటిని క్యాన్సిల్ చేసింది కాకాణి గోవర్ధన్రెడ్డి కాదా అని ప్రశ్నించారు. యూరియా పుష్కలంగా అందుటుందని ఎటువంటి అపోహలు వద్దని రైతులకు అందజే స్తామన్నారు.,దీనిపై కాకాణి గోవర్ధన్రెడ్డి యూరియా అందకపోతే తను జైలుకు పోతానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇలాంటి మాటలను రైతులు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయపాటి కిరణ్కుమార్ సాగునీటి సంఘం అద్యక్షులు పచ్చిపాల రామిరెడ్డి,టిడిపినాయకులు శ్రీనివాసులు ,వెంకురెడ్డి తదితరులున్నారు.

## గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది

**మనుబోలు నవంబర్ 21 ప్రభాతవార్త** రాష్ట్ర పంచాయితీ కమీషనర్ ,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మనుబోలు ఎంపిడివో కార్యాల యంలో పంచాయతీ గ్రీన్ అంబాసిడర్లకు క్లాప్ మిత్రులకు ఒక్క రోజు శిక్షణా కార్యక్రమాన్ని శుక్రవారం నాడు నిర్వహించారు. ఈకార్యక్రమం ముఖ్య ఉద్దేశం భారతదేశంలో అధికంగా గ్రామీణ ప్రాంతాలు ఉన్నాయని అవి అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో థీమ్ 5 లక్ష్యం అని ఏపి ఎస్ఐ ఆర్డి జిల్లా కో ఆర్డినేటర్ ప్రసాద్ తెలిపారు. ఐక్యరాజ్యసమితిలో భారతదేశం సభ్యదేశమని వారు ఇచ్చిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను భారతదేశం 9 విభాగాలుగా అమలు పరుస్తుందని తెలిపారు. ఈరోజు పంచాయితీ కార్మికులకు పచ్చదనం పరిశుభ్రత కలిగిన గ్రామాల మీద శిక్షణా కార్యక్రమం జరుగుతుందన్నారు. రాష్ట్రం మొత్తం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. మొదటగా మనుబోలు పంచాయితీని ఈ కార్యక్రమానికి ఎంచుకున్నామన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఒ జలజాక్షి, డిప్యూటి ఎంపిడిఒ శ్రీనివాసరావు, కార్యదర్శి గరుడయ్య, శ్రావణి మండలంలోని పంచాయితీ కార్యదర్శులు కార్మికులు పాల్గోన్నారు.



## వైసిపి నేత మేనకూరు సీతారామిరెడ్డి మృతి



బుచ్చి నవంబర్ 21 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం వైసిపి సీనియర్ నేత మేనకూరు సీతారామిరెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. మొదటి నుండి రాజకీయాలలో తన కంటు ఒక గుర్తింపు తెచ్చుకున్న నాయకుడు మేనకూరు. ఆయన మృతి పట్ల పలువురు దిగ్భ్రాంతని వ్యక్తం చేశారు. పలువురు నేతలు ఆయన మృతికి తమ సానుభూతిని తెలియజేస్తు, ఆయన కుటుంబసభ్యులకు తమ ప్రగాఢసానుభూతిని తెలిపారు.

## రామలింగాపురం అండర్ బ్రిడ్జిని పరిశీలించిన కమిషనర్ వై.ఓ.నందన్

**నెల్లూరు కార్పొరేషన్,నవంబర్ 21,ప్రభాతవార్త:**



నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక రామలింగాపురం అండర్ బ్రిడ్జి ప్రాంతంలో శుక్రవారం పర్యటించారు. వర్షాలకు అండర్ బ్రిడ్జి ప్రాంతంలో వరద నీరు చేరడంతో అందుగల కారణాలను ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పర్యవేక్షించారు. సమీపంలోని డ్రైన్ కాలువ ద్వారా మురుగునీరు లీకేజీ అయి బ్రిడ్జి కిందకు చేరుతోందని కమిషనర్ గమనించి వెంటనే మరమ్మతు పనులను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం స్థానిక లెక్చరర్స్ కాలనీ ప్రాంతంలో విద్యుత్ వీధి దీపాల నిర్వహణ, నూతన రోడ్ల నిర్మాణం పనులు, డ్రైను కాలువలలో పూడికతీత, కాలువల ద్వారా మురుగునీటి ప్రవాహం, మెగా డ్రైను కాలువ నిర్వహణతీరును కమిషనర్ పరిశీలించారు. స్థానికంగా నిర్మిస్తున్న నూతన భవనాలకు టౌన్ ప్లానింగ్ విభాగం అనుమతులను పరిశీలించి, అనుమతించిన మేరకు మాత్రమే నిర్మాణాలు చేపట్టాలని యజమానులకుసూచించారు. భవనాలకుసంబంధించినఅసెస్మెంట్ డిమాండ్లను తనిఖీచేసే కొలతలువేసి సరిపోల్చారు నెల్లూరునగరపాలక సంస్థ ఇంజనీరింగ్విభాగం, టౌన్ప్లానింగ్ విభాగం, రెవెన్యూవిభాగం, శానిటేషన్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు

## గ్రామాల్లో సీజనల్ వ్యాధులపై అవగాహన

**ఇందుకూరుపేట, నవంబర్ 21, ప్రభాతవార్త** మండలం జగదేవిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జిల్లా మలేరియా అధికారి ఈ.హు స్సే నమ్మ దేవిస్పేట, జగదేవిపేట, ఇందుకూ రుపేట లోని పలు ప్రాంతాలలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని పరిశీలించారు. జాతీయ కీటక జనిత వ్యాధులపై, సీజనల్ వ్యాధులపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు పారిశుధ్యంపై కూడా దృష్టి సారించాలని, రెసిడెన్షియల్ స్కూల్స్, హాస్టల్స్లో విద్యార్థుల వ్యక్తిగత శుభ్రత గురించి తెలియజేయడంతో పాటు మంచినీటి వనరులను ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయాలన్నారు. దీంతో పాటు ఎల్సిడీసీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ బి.సుధాకర్రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ మాధవ, సుధాకర్, ఏఎన్ఎంలు కెరోలిన్, సుజాత, ఆశావాలంటీర్లు సుజాత, అనూహ్యా పాల్గొన్నారు.



## మగ్గం ఉన్న అర్హులకు తుఫాన్ సమయంలో కోతను విధించినందుకు చేనేతల ధర్నా



పొదలకూరు, నవంబర్ 21, ప్రభాతవార్త చేనేత అధికారి రజిని నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ పొదలకూ రు తహసిల్దార్ కార్యాలయం వద్ద చేనేతలతో కలిసి బిజెపి నేత మిడతల రమేష్, చేనేత ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ బుధవారపు బాలాజీ బైట యించి నిరసన తెలిపారు. ఈ ధర్నా లో బిజెపి నేత మిడతల రమేష్ మాట్లాడుతూ చేనేత అధి కారి రజని విధులలో నిర్లక్ష్యం వహిస్తుంద న్నారు. విడతలు విడతలుగా సర్వేలు చేయడం ద్వారా ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందన్నారు. జిల్లాలో చేనేత అధికారులు సక్రమంగా పనిచేస్తే చేనేతలు జిల్లాలో పలు ప్రాంతాలలో రోడ్డెక్కిఆందోళన చేసే వారు కాదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అర్హులైన చేనేతలను ఆదుకోమంటే అధికారులు నిర్లక్ష్యం వహించడం పట్ల నిరసన తెలుపు తున్నమన్నారు. చేనేత ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ బుధవారపు బాలాజీ మాట్లాడుతూ పొదలకూరు కాలనీలో 36 కుటుంబాలు మగ్గాల మీద ఆధారపడి జీవనం సాగిస్తున్నాయి. వరుస వర్షాలు తుఫానులు వలన కార్మికులు రోజువారి పని కోల్పోయారు. చేనేత జోలి శాఖ అధికారిణి రజని మూడు మగ్గాలు ఉన్న వారు మాత్రమే తుఫాను సాయంకు అర్హులని నివేదిక ఇచ్చింది. మిగతా మగ్గం కలిగిన వారు ఏ పాపం చేశారని వారిని అనర్హులుగా ప్రకటించారో జవాబు చెప్పాలని ధర్నా చేస్తున్నామన్నారు. జిల్లాలో చేనేత జోలి శాఖ అధికారుల వద్ద మగ్గాల గణాంకాలు లేకపోవడం సిగ్గుచేటన్నారు. ఈ అధికారి నిర్లక్ష్య వైఖరి వల్ల భవిష్యత్తులో అనేక పథకాలు చేనేత కార్మికులు పూర్తిగా కోల్పోనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో చింత గింజల సుబ్రమణ్యం, పూల ప్రశాంత్, చొప్ప వెంకటేశ్వర్లు, జానపాటి రామసుబ్బయ్య, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని చోట్లా పోలీసుల ఆకస్మిక తనిఖీలు

**నెల్లూరు క్రైం, నవంబర్ 21, ప్రభాతవార్త:**



ఇటీవల దేశ రాజధాని నగరంలో జరిగిన టెర్రరిస్ట్ బాంబు దాడి, రాష్ట్రంలో మావోయిస్టుల అలజడి, అరెస్టులు దృష్టిలో పెట్టుకొని, జిల్లా యస్.పి. అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు, అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సూచనలతో జిల్లా వ్యాప్తంగా గురువారం అర్ధరాత్రి విరివిగా లాడ్జిలు, హోటల్స్, నగర శివారు ప్రాంతాలలో అద్దె ఇల్లులు, వాహనాల తనిఖీలు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా 88 లాడ్జిలను తనిఖీ చేసి పబ్లిక్ సెక్యూరిటీ, సేఫ్టీ భద్రతా నిబంధనలు మేరకు అన్ని లాడ్జిలు, హోటల్స్ రెసిడెన్సీలు, రిసార్ట్ లు తప్పనిసరిగా సీసీ టీవీ నిఘా, మానిటరింగ్, క్లౌడ్, ఎన్ వి ఆర్ స్టోరేజ్ ఏర్పాట్లు తప్పనిసరిగా చేసుకోవాలని, సంబందించిన శాఖల నుండి ఫైర్ సేఫ్టీ, ట్రేడ్, జిఎస్టి, ఫుడ్ సేఫ్టీ సర్టిఫికెట్స్, విదేశీయులు చెక్ ఇన్ అయనప్పుడు ఫామ్సీ ఎంట్రీ వీసా, పాస్ పోర్ట్నిబంధనలు పాటించాలని తెలియ పరుస్తూ నోటీసులు కూడా సర్వ్ చేయడం జరిగింది. అదే విధంగా 41 ప్రదేశాలలో 1290 వాపనాలు తనిఖీ చేసి, డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రాఫిక్ వైలేషన్స్ గురించి తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేసారు. జిల్లాలో అన్ని కూడళ్ళు, హైవే, ప్రవేశం, నిష్క్రమణ ప్రాంతాలలో విస్తృతంగా వాహనాలు తనిఖీలలో భాగంగా అనుమానస్పద వ్యక్తుల వేలి ముద్రలు సేకరించి వారి వద్ద సరైన పత్రాలు లేని వాహనాలు పరిశీలన నిమిత్తం అదుపులో కి తీసుకున్నారు. అసాంఘిక కార్యకలాపాలకు తావిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఎస్పీ హెచ్చరించారు. లాడ్జీల్లో పోలీసులు ప్రతీ గదిని క్షుణ్ణంగా తనిఖీ చేసి, రాత్రి వేళల్లో లాడ్జిలులో బస చేసిన వ్యక్తులను ప్రశ్నిస్తూ, వారి వివరాలపై ఆరా తీశారు. ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు గురించి సమాచారం తెలిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్కు కానీ, డయల్ 112కు కానీ తెలియచేయాలని ప్రజలకు సూచించారు.

## చీకటిదారులకు వెలుగులు నింపిన గువ్వల

**వింజమూరు, నవంబర్ 21, ప్రభాతవార్త**



వింజ మూరు పంచాయతీ పరిధిలోని సిద్దార్థ నగర్ లెక్కల వారిపాలెం సాతాను వారిపాలెం గ్రా మాలకు వెళ్లే రహదారులు చీకటిదారులుగా మారడంతో ఆ గ్రామ వాసులు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని ఆయా గ్రామస్తులు ఎన్నో మార్లు పంచాయతీ అధికారులకు నాయకులకు తెలియజేసిన పరిస్థితిని గమనించి పరిష్కరించిన దాఖలాలు లేవన్నారు. ఈ గ్రామాల నుండి నిత్యం వింజమూరు పట్టణానికి ప్రజలు తమ పనుల నిమిత్తం విద్యార్థులు పాఠశాలలకు వెళ్తుంటారు. వచ్చే సమయంలో రాత్రి సమయమైనందున తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఇది తీవ్ర సమస్యగా మారినందున ఈ సమస్యను పరిష్కరించాలని ఆయా గ్రామస్తులు ఎమ్మెల్యే సురేష్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే ఆయన స్పందించి ప్రముఖ రియల్టర్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గువ్వల కృష్ణారెడ్డికి విషయాన్ని పరిష్కరించాలని ఎమ్మెల్యే సూచించడంతో దయాతహృదయంతో ఆయా గ్రామాల ప్రజలతో ఉన్న అనుబంధంతో వారి సమస్యలను అర్థం చేసుకున్న కృష్ణారెడ్డి వీధిలైట్లు ఏర్పాటు విద్యుత్ వైర్ల లాగించి 30 వీధి దీపాలను ఏర్పాటు చేశారు. దీంతో ఆ రహదారి వెలుగులు జిమ్ముతూ గువ్వల కృష్ణారెడ్డి పేరును నిలుపే విధంగా ప్రకాశవంతంగా వెలుగులు ఇస్తున్నాయి. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన పెద్దల సమక్షంలో ఆయనను శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులను ఉద్దేశించి గువ్వల కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ గ్రామ వాసులకు ఉన్న సమస్య అర్థమైందని అందుకే ఈ గ్రామాలతో మా కుటుంబానికి ఉన్న అనుబంధంతో వారికి సహాయం చేయాలన్న ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని జరిపించానని తెలిపారు. అంతే కాకుండా ఈ గ్రామాలకు అవసరమైన ఏ సహాయనైనా అందించేందుకు సిద్దంగా ఉన్నానని గ్రామస్తులతో అన్నారు. ఆ గ్రామస్తులు ఆయనకు అభినందనలు తెలిపే కృతజ్ఞతాపూర్వకంగా శాలువా కప్పి ఘనంగా సన్మానించి కృష్ణారెడ్డి అన్నకు ఎప్పుడు మేము సహాయంగా ఉంటామన్నారు. రేనాటి రవి, జిల్లెల్ల నరసింహులు, మాల్యాద్రి, ఒంటేరు మాల్యాద్రి, తేల వెంకటేశ్వర్లు, గుమ్మ మాలకొండయ్య, తిరుపాలు, రేనాటి శ్రీనివాసులు, భువనేశ్వరం గ్రామస్తులు ఉన్నారు.

## గ్రీన్ అంబాసిడర్స్కు శిక్షణ కార్యక్రమం

**వింజమూరు, నవంబర్ 21, ప్రభాతవార్త** వింజమూరులోని చెత్త నుండి సంపద కేంద్రం వద్ద జీబీకే ఆంఎస్టీ కాలనీ యందు గ్రీన్ అంబాసిడర్స్ కు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో కే.శ్రీనివాసరెడ్డి, పంచాయతీ ఈవో కే.రామారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడు తూ వింజమూరు మండలం వ్యర్థ రహిత మండలంగా స్వచ్ఛమైనటువంటి ఆదర్శ మండలంగా తీర్చిదిద్దామని ఉద్దేశంతో గ్రీన్ అంబాసిడర్లను నియమించి వారికి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. వారి ద్వారా గ్రామాలలోని చెత్తను తొలగించేందుకు తగిన సూచనలు అందజేస్తున్నట్లు తెలిపారు. గ్రీన్ అంబాసిడర్స్ ద్వారా తడి చెత్త పొడి చెత్త వేరు చేయించి చెత్త నుండి సంపద కేంద్రానికి తరలించేందుకు తగిన విధంగా ప్రయత్నం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆయా గ్రామాలలో పంచాయతీ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అపరిశుభ్రత లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. గ్రామాల పరిశుభ్రత గ్రీన్ అంబాసిడర్స్ ద్వారా అవుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయమ్మ, గ్రీన్ అంబాసిడర్స్ తదితరులు ఉన్నారు.



## చెత్త సంపదపై పారిశుద్ధ్య కార్మికులకు శిక్షణఎంపీడీవో సుబ్బారావు

**కొడవలూరు, నవంబర్ 21 ప్రభాత వార్త:** కొడవలూరు పంచాయతీలో ఉన్న చెత్త సంపద తయారీ కేంద్రం నందు పారిశుద్ధ్య కార్మికులకు ఎంపీడీవో వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడి చెత్త పొడి చెత్త మీద వివరించి కార్మికులకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వాడటమే కాకుండా ప్రమాదకరమని అందువలన ప్లాస్టిక్ ని వేరు చేస్తూ సేకరించాలన్నారు. ప్రజలు ఇంటిలో ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు. అనంతరం డిప్యూటీ ఎంపీడీవో మహేశ్వరి మాట్లాడుతూ తడి పొడి చెత్త వేరు చేయడం వలన తద్వారా ఉపయోగా లక్ష్యాలను వివరించారు. అంతకముందు మూలకట్ట సంఘం కాలనీలో వీధులను పరిశీలన చేస్తూ ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.



## చెత్తతో సంపద గ్రామాల పరిశుభ్రత

విడవలూరు, నవంబర్ 21 ప్రభాతవార్త : మండలంలోని వరిణి పంచాయతీ కార్మికులకు తడి పొడి చెత్త మీద పారిశుద్ధ కార్మికులకు చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వద్ద శిక్షణ కార్యక్రమం స్థానిక ఎంపీడీవో నగేష్ కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికులు తడి పొడి చెత్తలో ప్లాస్టిక్ ను వేరు చేయాలని వివరించి తెలిపారు. ప్లాస్టిక్ అత్యంత ప్రమాదకరమని కార్మికులు తప్పనిసరిగా గమనించి వేరు చేస్తూ సంపదను పెంపొందించాలని సూచించారు. పిఒపిఆర్డి మస్తాన్ ఖాన్, సర్పంచ్ రావిళ్ళ మల్లికార్జున్, ఎంపీటీసీ భక్తవత్సల, పంచాయతీ కార్యదర్శులు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.



## నేడు పిఎంకెవివై ఉచిత నైపుణ్య శిక్షణకు దరఖాస్తులకు ఆహ్వానం

**ముత్తుకూరు, నవంబర్ 21, ప్రభాతవార్త** సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి సహకారంతో నిరుద్యోగ యువత కోసం ఏపిఎస్ఎస్డిసి - ఎన్ఎస్డిసి సంయుక్త ఆధ్వర్యంలో, విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ద్వారా పిఎంకెవివై ఉచిత నైపుణ్య శిక్షణకు దరకాస్తులకు ఆహ్వానించినట్లు తెలుగు యువత అధ్యక్షులు రాగాల శివకృష్ణ తెలిపారు. మాట్లాడుతూ విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో ఈ నెల 22వ తేది శనివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సైబర్ సెక్యూరిటీ, సోషియల్ మీడియా అనలైస్ట్ కోర్సు కు పదవ తరగతి లేదా అంతకంటే ఎక్కువ చదివిన యువత అర్హులన్నారు. శిక్షణ తర్వాత జాతీయ స్థాయి సర్టిఫికెట్, ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. సర్వేపల్లి యువత ఈ అవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలని, వివరాలకు స్కిల్కోఆర్డినేటర్డా.జె.విజేతని సంప్రదించాలన్నారు.

## చెట్లు మానవాళి ప్రగతికి మెట్లు



**కావలి, నవంబర్ 21, ప్రభాతవార్త:** చెట్లు మానవాళి ప్రగతికి మెట్లు అని జవహర్ భారతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. సుబ్రహ్మణ్యం నాయుడు తెలియజేశారు. స్థానిక జవహర్ భారతి డిగ్రీ కళాశాలకు చెందిన రెండు ఎన్.ఎస్.ఎస్. యూనిట్ల ఆధ్వర్యంలో జరుగుతున్న స్పెషల్ క్యాంపులో భాగంగా మూడవ రోజు శుక్రవారం కావలి శివారులోని పెంకుల ఫ్యాక్టరీ గిరిజన కాలనీలో, కావలి చెరువు దగ్గరలోని ఎస్టీ కాలనీ లో పరిసరాలు, పచ్చదనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుబ్రహ్మణ్యం నాయుడు మాట్లాడారు పర్యావర్ణణ, పచ్చదనం పైనే మనిషి పచ్చటి జీవితం ఆధారపడి ఉంటుందని కావున ప్రతి విద్యార్థి సంవత్సరానికి కనీసం ఒక మొక్క నైనా నాటి, దాని సంరక్షణ బాధ్యత తీసుకోవాలని కోరడం జరిగింది. అనంతరం జవహర్ భారతి డిగ్రీ కళాశాల స్వయం ఉపాధి కోర్సుల సంచాలకులు డాక్టర్ రాయి మాల్యాద్రి మాట్లాడారు చదువుకునే దశలో ఇలాంటి స్పెషల్ క్యాంపులలో విద్యార్థులు పాల్గొన్నప్పుడే విద్యార్థికి సమాజము, పరిసరాలు, బాధలు, బాధ్యతలు, జీవితం అవగతం అవుతుందనితెలియజేశారు. కాలనీలలో రోడ్డుకు ఇరువైపులా వేప, కానుగ, తురాయి మొదలగు నీడ నిచ్చే మొక్కలను నాటి పాదులు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం కళాశాల ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్లు పి.నాగేశ్వరరావు, ఎస్.కె. అయూబ్ అహ్మద్ నిర్వహణలో విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, జవహర్ భారతి విశ్రాంత హిందీ అధ్యాపకులు పులివర్తి భాస్కరరావు, కాలనీవాసులు, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## భవిష్యత్తు సోషలిజానిదే



**కావలి, నవంబర్ 21, ప్రభాతవార్త:** రాబోయే భవిష్యత్తు అంతా సోషలిజానిదేనని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.మోహన్ రావు తెలియజేశారు. రావుల పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో శుక్రవారం ఎరిగిన సమావేశంలో ఎం.మోహన్ రావు మాట్లాడారు అమెరికా సామ్రాజ్యవాదం దాని అధినాయకుడైన ట్రంపు పీకల్లోతు కష్టాల్లో కోరుకుపోయాడని, అమెరికా ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్నదని తెలియజేశారు. న్యూయార్క్ నగర మేయర్ గా ఓ సోషలిస్టు మందాని ఎన్నిక కావడం ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. రష్యా అక్టోబర్ సోషలిస్టు విప్లవం ,సోషలిజం విశిష్టత అనే అంశంపై జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ప్రసంగిస్తూ రష్యాలో లెనిన్ నాయకత్వన 1917 అక్టోబర్ 25వ తేదీన కమ్యూనిస్టు పార్టీ అధికారంలోకి వచ్చిందని, భూమి పంపకం ,పరిశ్రమల జాతీయకరణ ,అందరికీ ఉచిత చదువు, ఉచిత వైద్యం, గృహ నిర్మాణం కల్పించడం ద్వారా సోషలిస్టు సమాజ నిర్మాణం జరిగిందని, ఈ ఉత్సాహంతో ప్రపంచంలోని అనేక దేశాలలో కమ్యూనిస్టు పార్టీలు ఏర్పడ్డాయని తెలియజేశారు. ప్రభుత్వా భారతదేశం చుట్టూ ఉన్న శ్రీలంక ,నేపాల్లలో కమ్యూనిస్టు పార్టీలు అధికారాన్ని చేపట్టాయని, దేశంలోని కేరళ బెంగాల్ త్రిపుర రాష్ట్రాలలో సిపిఎం ప్రభుత్వాలు గతంలో అధికారంలో ఉన్నాయని, కేరళలో నేడు సిపిఐ ఎం ఆదర్శవంతమైన పాలన అందిస్తున్నదని చేశారు. అమెరికా ఫ్రాన్స్ జర్మనీ జపాన్ ఇంగ్లాండ్ లాంటి పెట్టుబడిదారీ దేశాలు సంక్షోభంలో కూరుకుపోయాయని, అక్కడ కార్మికులు కర్షకులు ప్రజలు పోరాటాలు చేస్తున్నారని అంతిమంగా సోషలిజానిది భవిష్యత్తుఅని పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నికరంగా పోరాడుతున్నది కమ్యూనిస్టులేనని తెలియజేశారు. ఎస్ .వెంకయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, కమిటీ సభ్యులు కృష్ణయ్య, మధు, కృష్ణమోహన్, వెంకటేశ్వర్లు ,బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ జాతీయ పురస్కారాలకు దరఖాస్తులు చేసుకోగలరు



**కావలి, నవంబర్21, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనా డు, ఒరిస్సా, మహా రా ష్ట్ర తెలుగు సంస్కృతి సాహితీ సేవాట్రస్ట్ ఆ ధ్వ ర్యంలో నిర్వహించు ఆంధ్రప్రదేశ్ బుక్ ఆఫ్రి కార్డ్స్ 2025 జాతీయ పురస్కారాలను డిసెంబర్ 21వ తేదీన రాజమండ్రిలో అందజే యడం జరుగుతుందని నిర్వాహకులు డాక్టర్ మాచవరం గౌరీశంకర్, బట్టు శ్రీనివాసరావులు ఒక ప్రకటనలో శుక్రవారం తెలియజేశారు. తెలుగు సంస్క ృతి సాహితి సేవా ట్రస్ట్ స్వచ్ఛంద సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో కృషి చేసిన వారు జాతీయ నవ స్ఫూర్తి, నవ కీర్తి, మహానంది స్వర్ణ నంది స్వర్ణ కంకణం, కామధేనువు, మయూరి, లైఫ్ టైం అచీవ్మెంట్, లెజెండరీ పుర స్కారాలకు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. అర్చకత్వం, జర్నలిజం, సామాజిక, రంజు వాయిద్యం, సాహి త్యం, రచన, కవులు, కళాకారులు, సంగీతం, నృత్యం, భరతనాట్యం, కూచిపూడి, చిత్రలేఖనం, శిల్పం, నాట కం, జానపదం, మిమిక్రీ, అవ ధానం, విద్య, వైద్యం, ఇంద్రజాలం, ముఖాభినయం, హరికథ, బుర్రకథ, ఒగ్గు కథ, రంగస్థలం కళాకారు లు, జ్యోతిష్యులు, సైన్స్ అండ్ టెక్నాలజీ, వాస్తు, యోగ, డోలక్, హార్మోనియం, భజన కళ, సామాజిక క్రీడలు, షార్ట్ ఫిలిం, పర్యావరణ పరిరక్షణ, గ్రామీణ అభివృద్ధి, గ్రామస్థాయి ప్రజాప్ర తినిధులు, వివిధ రంగాలలో పనిచేస్తున్న వారు ఈ పురస్కారాలకు డిసెంబర్15వ తేదీ లోపల దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా తెలియజేయడమైనది. కంటెంట్ క్రియేటర్స్ కి, యూట్యూబర్స్ కి మహానంది పురస్కారాన్ని అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. మరిన్ని వివరములకు 99852 75385, 7382592852 సెల్ నంబర్లను సంప్రదించవలసినదిగా కోరడమైనది.

## ముగిసిన సప్తాహం..

### పెద్ద ఎత్తున సన్మాన కార్యక్రమాలు



కోవూరు, నవంబం21 ప్రభాతవార్త : కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో వెలసి ఉన్న సత్యానంద ఆశ్రమంలో జ్ఞాన రత్న బ్రహ్మశ్రీ జ్ఞాన చైతన్యానంద స్వామీజీ చేపడుతున్న సప్తాహ కార్యక్రమాలు ముగిశాయి. ఈ సందర్భంగా గత ఏడు రోజులుగా ఆయన భాగవతంలోని పలు సూక్తులు, మంచి విషయాలపై భక్తులకు అవగాహన కల్పించారు. భగవంతుడు ఇచ్చిన ఈ జన్మకు సార్థకత చేసేలా ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని ఈ సందర్భంగా ఆయన భక్తులకు ఉద్బోధించారు. అనంతరం ఆయనను ఆశ్రమ పీఠాధిపతి శ్రీహరి తీర్థస్వామీజీ , ఆశ్రమ పండితులు అవధాని కోట రాజశేఖర్, డాక్టర్ చీమకుర్తి వెంకటేశ్వరరావు, పురుషోత్తమ తీర్థ స్వామీజీ, తదితరులు పెద్ద ఎత్తున శాలువాతో సత్కరించారు. అనంతరం ఆశ్రమ కార్యదర్శి నాగేశ్వరరావు దంపతులు కరెన్సీ దండతో స్వామిని ప్రత్యేకంగా అలంకరించి పాద పూజ చేశారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## లింగసముద్రంలో ప్రజాదర్బార్ -వెలుగులో భూఅక్రమాలు

**కందుకూరు నవంబరు 21, ప్రభాతవార్త :**



లింగస ముద్రం మండలంలో శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎ మ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వివిద గ్రామాల నుంచి సుమారు 110 మంది పలు సమస్యలపై వినతిపత్రాలు ఎమ్మెల్యేకి అందచేశారు. ఇందులో అధికశాతం రెవిన్యూస మస్య లు వెలుగులోకి రావడం గమనార్హం. వీటితో పాటు వ్యక్తిగత సమస్యలుపై పలువురు వినతి పత్రాలు అందచేశారు. సమస్యలు పరిష్కరించాల్సిందిగా ఎమ్మెల్యేకి అర్జీదారులు విజ్ఞప్తిచేశారు. సమస్యలను పరిశీలించిన ఎమ్మెల్యే సమస్యలన్నిటిని త్వరితగతిన పరిష్కరించాలని అక్కడున్న అధికారులకు సూచించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి మాట్లాడుతూ ప్రజాదర్బార్లో రెవెన్యూ సమస్యలే అధికంగా ఉన్నాయన్నారు. ఒకే స్థలాన్ని ఇద్దరు ముగ్గురికి పట్టా ఇవ్వడం, భూమి మీద ఒకరుంటే, రికార్డుల్లో వేరొకరి పేరు కని పిస్తోందన్నారు. గతంలో పని చేసిన రెవెన్యూ అధికారుల కారణంగానే ఈ సమస్యలు వచ్చాయని ఆరోపించారు. గత వైసిపి ప్రభుత్వం నిర్వహించిన రీ సర్వే వలన అనేక కొత్త సమస్యలు పుట్టుకొచ్చి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అన్నిరకాల సమస్యలను సమన్వయంతో సకాలంలో పరిష్క రించాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రజా దర్బార్ కార్యక్రమంలో వస్తున్న అర్జీలను ముఖ్యమంత్రి పోర్టల్ లో అప్లోడ్ చేయబోతున్నట్లు తెలిపారు. దీంతో ఈ సమస్యలపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ పోలీస్ అధికారి వి.బాల సుబ్రమణ్యం ఎమ్మార్వో కోటేశ్వరరావు, ఎంపీడీవో కె.శ్రీనివాసరావు, వివిద శాఖల అధికారులు పాల్గొన్నా రు. లింగసముద్రం మండల తెదేపా అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం, గ్రామ పార్టీ అధ్యక్షుడు గాలంకి ప్రసాద్, పార్టీ నాయకులు వంకాయలపాటి మాల్యాద్రి, అడపా రంగయ్య, మద్దెల రామారావు, పూరిమెట్ల మాల్యాద్రితోపాటు వివిద గ్రామాలనుంచి తెదేపా కార్యకర్తలు అర్జీదారులు పాల్గొన్నారు.

## ఉద్యోగం ఇప్పిస్తానని మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు

**నెల్లూరు క్రైం, నవంబర్ 21, ప్రభాత వార్త:** ప్రభుత్వ శాఖలో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి మోసగించిన వ్యక్తిపై దర్గామిట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల సమాచారం మేరకు మాగుంటలే ఔట్కు చెందిన రోహిత్ కుమార్ బిటెక్ పూర్తిచేశారు. ఆయన ఉద్యోగాన్వేషణలో ఉండగా నెల్లూరు నగరానికి చెందిన నాగేంద్ర అనే వ్యక్తి పరిచయం అయ్యాడు. గూడూరు పంచాయితీ రాజ్లో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి రూ. 12 లక్షలు నగదును తీసుకుని యువకుడిని మోసగించాడు. దీంతో బాధితుడు నాగేంద్రను గట్టిగా నిలదీయగా రూ. 5లక్షలు ఇచ్చాడు. మిగిలిన డబ్బులు ఇవ్వకుండా అడిగితే చంపుతామని బెదిరిస్తున్నాడని బాధితుడు శుక్రవారం దర్గామిట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు నిందితునిపై కేసు నమోదు చేశారు.

## దుస్థితిలో ఉన్న పోస్టాఫీస్ స్థలాన్ని పరిశీలించిన బిజెపి, జనసేన నేతలు



**పొదలకూరు, నవంబర్ 21, ప్రభాతవార్త** పొదలకూరు మారుతీ నగర్‌లోని పోస్ట్ ఆఫీస్ స్థలాన్ని బీజేపీ, జనసేన కూటమి నాయకులు పొదలుకమ్మిన చెట్లనీ పరిశీలించి పంచాయతీ పాలకుల దృష్టికి తీసుకువెళ్ళటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పూల ప్రశాంత్ ఉపాధ్యక్షులు రాచపూటి ధనుంజయ్, చొప్ప వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి అక్కెం జనార్దన్ రెడ్డి, ఎస్సి మోర్చా అధ్యక్షులు బొడ్డు గురుస్వామి. సోషల్ మీడియా కొకన్వీనర్ అంకయ్య, సీనియర్ నాయకుడు చింతగింజల సుబ్రహ్మణ్యం, జనసేన ఉపాధ్యక్షులు పాపిశెట్టి విష్ణు, జనసేన సీనియర్ నాయకులు పాపిశెట్టి శ్రీహరి, చొప్ప ఆనంద్, చిన్న, తదితరులు పాల్గొన్నారు

## సీఎస్ఆర్ నిధులతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు



**ముత్తుకూరు, నవంబర్ 21, ప్రభాతవార్త** సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, బ్రహ్మదేవం వద్ద ఎస్ఈఐఎల్ కంపెనీ ఆధ్వర్యంలో ఆసుపత్రి నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నామని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ముత్తుకూరు మండలం వల్లూరు పంచాయతీ పరిధిలో పర్యటించిన సందర్భంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఎస్టీకాలనీల్లో ఇం టింటికీ వెళ్లి సమస్యలపై ఆరా తీసారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడుతూ వల్లూరు ఎస్టీ కాలనీలో 27 కుటుంబాలను కార్గిల్ కంపెనీ దత్తత తీసుకోవడం ఆనందదాయకమన్నారు. మొదటి విడతలో వాటర్ ప్లాంటును ఏర్పాటు చేయడంతో పాటు కాలనీ లెవలింగ్, హెల్త్ సెంటర్ తదితర పనులను కార్గిల్ కంపెనీ చేస్తోందని, బుంగే కంపెనీ సెహగల్ ఫౌండేషన్ ద్వారా రైతులకు ఉపయోగపడేలా పలు సేవా కార్యక్రమాలు చేపట్టింది వల్లూరు, కోడెలమిట్ట, మల్లూరు, ఈపూరుల్లో రైతు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. రసాయన ఎరువులు తగ్గించి సూక్ష్మ పోషకాలను ఉపయోగించి వరి పంటలో దిగుబడి పెంచడంపై అవగాహన కల్పిస్తున్నారన్నారు. పీఓపీ(ప్యాకేజ్ ఆఫ్ ప్రాక్టీసెస్)లో భాగంగా 20 మందికి రూ.54 వేలు వెచ్చించి కిట్లు పంపిణీ చేశారు. టెక్నాలజీ డెమానుస్ట్రేషన్ లో భాగంగా 11 మందికి రూ.1.54 లక్షలు ఖర్చు చేశారన్నారు. ఒక్కో స్ప్రింక్లర్ రూ.24 వేలు వెచ్చించి ఏడుగురు రైతులకు ఏడు అందించారు బ్రహ్మదేవం హైస్కూలులో రూ.35 లక్షలతో అదనపుగది,కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేయనున్నామన్నారు. బ్రహ్మదేవం పరిధిలో హాస్పిటల్ నిర్మాణానికి 1.80 సెంట్లు కేటాయిస్తున్నామని, ప్రధానంగా రైతులు, గిరిజనులు, దళితులు, నిరుపేదల శ్రేయస్సు కోసం కష్టపడుతున్నామన్నారు. మా శక్తి మేర సర్వేపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. అదానీ కృష్ణపట్నం పోర్టు, ఎస్ఈఐఎల్ కంపెనీతో పాటు పామాయిల్ కంపెనీలు కూడా పూర్తి సహకారం అందిస్తున్నారని ఆయన అన్నారు. పార్టీ అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్, నీలం ఈదురు రామ్మోహన్ రెడ్డి, కృష్ణపట్నం సొసైటీ అధ్యక్షులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, బీసీ సంఘం మండల అధ్యక్షుడు పల్లికొండ శీనయ్య, తెలుగు మండలఅధ్యక్షులు రాగల శివకృష్ణ, కృష్ణపట్నం దేవ స్థానం చైర్మన్ మామిడాల శ్రీనివాసులు, మండల ఐటీ విభాగ మండల ఐటీ విభాగ అధ్యక్షులు అధ్యక్షులు తిరుమల శెట్టి సతీష్ నాయుడు, దండు శ్రీనివాసులు, నాగార్జున మోహన్ రావు, వావిల జనార్దన్ పాల్గొన్నారు.

## శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్‌లో 58వ అఖిల భారతగ్రంథాలయ వారోత్సవాలు



**బుచ్చి నవంబర్ 21 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్‌లో 58 వ అఖిల బారత గ్రంథాలయ వారోత్సవాల్లో సందర్బంగా పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనను కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు గ్రహీత గంగిశెట్టి శివకుమార్ ప్రారంబించారు. ఈ పాఠశాలలో 1600 పుస్తకాలు సేకరించి విద్యార్దులకు ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంచిన పాఠశాల యాజమాన్యాన్ని కరస్పాంటెంట్ నేలనూతల శ్రీధర్‌ని ఈ సందర్భంగా అభినందించారు. ఇటీవల డిల్లీలో జరిగిన కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు కార్యక్రమంలో పాల్గొని బాల సాహితివేత్తగా పేరెన్నికగన్న శివకుమార్ మాట్లాడుతు చిన్నప్పుడు హైస్కూల్‌లో గ్రంథాలయానికి వెళ్లాలని ఒక ఉత్సహమే నేటి గ్రంథాలు రచించాలనే కోరికకు పునాది.నేటి యువత గ్రంథాలు చదవకపోతే చరిత్ర తెలియదు. చరిత్ర మరచిన జాతికి భవితలేదు. పుస్తకం హస్తభూషణం అన్నారు. పెద్దలు పుస్తకం మంచి మిత్రుడు . విద్యార్దులందరు పాఠ్య పుస్తకాలతో పాటు మంచి మంచి పుస్తకాలను చదవడం అలవాటు చేసుకోవాలని కోరారు.ఈ సందర్బంగా శివకుమార్‌ని శాలువుతో సత్కరించి అభినందించారు. విద్యార్దులు తల్లిదండ్రులు పుస్తక ప్రదర్శనని ఉత్సహంగా చూశారు. పాఠశాల ప్రిన్సిపల్ సురేఖ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## బీజేపీలో భారీగా చేరికలు



**నెల్లూరు అగ్రికల్చర్, నవంబర్ 21, ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ మండలంలోని ఉప్పుటూరు గ్రామంలో 30 కుటుంబాలకు చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. శుక్రవారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు శిపారెడ్డి వంశీధర్‌రెడ్డి సమక్షంలో రూరల్ మండలం అధ్యక్షులు రాపూర్ ప్రసాద్ అధ్యక్షతన బీజేపీ పార్టీలో చేరారు. వీరికి వంశీధర్‌రెడ్డి కండు వాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కొత్తగా చేరిన కార్యకర్తలకు బీజేపీలో సముచిత స్థానం కల్పిస్తామని ఆయన తెలిపారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యాకసిరి ఫణిరాజు, ఉప్పుటూరు గ్రామ సీనియర్ బీజేపీ నాయకులు బెల్లంకొండ చెంచయ్య పాల్గొన్నారు.

## లైంగిక దాడి కేసులో ముద్దాయికి రిమాండ్

**ఉదయగిరి, నవంబర్ 21, ప్రభాతవార్త** మండల కేంద్రమైన ఉదయగిరిలో లైంగిక దాడి కేసులో ముద్దాయికి డిసెంబర్ 3 వరకు కోర్టు రిమాండ్ విధించినట్లు ఉదయగిరి సీఐ ఎస్.వెంకటరావు తెలిపారు. ఇటీవల ఉదయగిరి దుర్గం అటవీ ప్రాంతంలో బాలికపై లైంగిక దాడికి పాల్పడిన యువకుడ్ని పోలీసులు అరెస్టు చేసి ఉదయగిరి జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో హాజరు పరిచారు. న్యాయస్థానం రిమాండ్‌ను విధించడంతో జైలుకు తరలించినట్లు ఆయన తెలిపారు

## జాతీయ కరాటే పోటీల్లో బుచ్చి రత్నం స్కూల్ విద్యార్దులు




**బుచ్చి నవంబర్ 21 ప్రభాతవార్త** ఇటీవల విజయవాడలో జరిగిన 24వ జాతీయ కరాటే పోటీలో బుచ్చిరెడ్డిపాళెం రత్నం స్కూల్ విద్యార్దులు మోనిష్,ప్రదీప్, పూర్ణేష్, తేజశ్వంత్,ఆరాధ్య ,పూజ్య,నిత్య, వైష్ణవి, సౌమ్యలు, వివిధ విభాగాలలో ప్రతిభను చూపి ప్రథమ ద్వితీయ,తృతీయ స్దానాలలో విజేతలుగా నిలిచారు.ఈ సందర్బంగా కరాటే కోచ్ ఉసురుపాటి రాంబాబును స్కూల్ డైరక్టర్ మాచాల వెంకటేశ్వర్లు,కరస్పాండెంట్ చెంగల మల్లికార్జునరావు,ప్రిన్సిపాల్ షేక్ రోషన్,హమీద్ డి.వినయ్‌తేజ, పిఈటి లు కె మహేష్,షేక్ గౌస్‌బాషాలు సన్మానించారు. అలాగే విద్యార్దులను అభినంచారు.

## గ్రీన్ అంబాసిడర్లు,సిఆర్పి లకు శిక్షణ



కావలి, నవంబర్ 21, ప్రభాతవార్త: కావలి రూరల్ మండలం చలంచర్ల గ్రామం నందు శుక్రవారం స్థానిక సుస్థిరభివృద్ధి థీమ్ 5 క్లీన్ విలేజ్,గ్రీన్ విలేజ్ క్రింద గ్రీన్ అంబాసిడర్లు మరియు సీఆర్పీ లకు చలంచర్ల లోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రము వద్ద శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కావలి మండల ఎంపీడీవో చేవూరు శ్రీదేవి పాల్గొని పలు సూచనలు సలహాలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో, కావలి మండలం పంచాయతీ సెక్రెటరీలు గ్రామనాయకులు పాల్గొనడం జరిగినది.

## మండల రేషన్ డీలర్ల సమావేశం



బిట్రగుంట నవంబర్ 21 ప్రభాతవార్త: బోగోలు మండల రేషన్ డీలర్ల సమావేశం తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ సిరాజ్ హాజరైనారు. ఈ సందర్బంగా సమావేశంలో తహసీల్దార్ చెప్పిన ఆదేశాలు తెలియజేసారు. డీలర్ల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలను తహసీల్దార్ దృష్టికి తీసుకుని వెళ్లి మినిట్స్ బుక్ లో సంతకాలు చేశారు. సమావేశం లో డీలర్లు పాల్గొన్నారు.

## రుద్రకోటలో రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుల గ్రావెల్ మాఫియాను అరికట్టండి



కావలి, నవంబర్ 21, ప్రభాతవార్త: కావలిరురూరల్ మండలం రుద్రకోటలో కావలి రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుల గ్రావెల్ మాఫియాను అరికట్టాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి తెలిపారు.కావలి తహశీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించి తహసిల్దార్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్.మల్లి మాట్లాడారు రుద్రకోటలో గురువారం రాత్రి సిజెఎఫ్ఎస్,డిఫాం భూముల్లో దళితులకు సంబంధించిన భూముల్లో అర్ధరాత్రి కావలికి చెందిన గ్రావెల్ మాఫియా వారు మూడు ట్రక్కులు ఒక జెసిబితో తవ్వకాలు చేయడం ప్రారంభించారని తెలిపారు. గ్రామంలోని 350 ఎకరాల సిజెఎఫ్ఎస్ దళితులకు సంబంధించిన ల్యాండ్‌లో కావలికి చెందిన వారు గ్రావెల్ తవ్వకాలు చేపడుతున్నారని తెలియజేశారు.ఈ తవ్వకాల వలన వందల ఎకరాల భూములు నిరుపయోగం అవుతున్నాయని తెలియజేశారు.గతంలో కూడా పాతూరుకు చెందిన కేశవనాయుడు రియల్ ఎస్టేట్ భూములకు వేల ట్రక్కులు గ్రావెల్ త్రవ్వి సమకూర్చుకున్నారని తెలియజేశారు.కోట్ల రూపాయిలు సంపాదించుకుంటున్నారని తెలిపారు.ఈ విధంగా గ్రావెల్ మాఫియా వారు రుద్రకోట గ్రామంపై పడి గతంలో కూడా దళితులను, గిరిజనులను భయ బ్రాంతులకు గురిచేసి గ్రావెల్ ట్రక్కుకు అడ్డం పడితే తొక్కిస్తామని పోలీస్‌స్టేషన్‌లో కొట్టిస్తామని బెదించారని తెలిపారు.ఇప్పుడు బెదిరింపులకు భయపడక దళితులు పెద్ద ఎత్తున తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించడం జరిగిందని తెలిపారు.గ్రావెల్ మఫియాకు సంబంధించి ట్రక్కులు,జెసిబి వారు వస్తే అగ్నికి ఆహుతి అవుతాయని హెచ్చరించడం జరిగిందన్నారు. తహశీల్దార్ శ్రావణ్‌కుమార్‌కు వినతి పత్రం ఇవ్వగా స్పందించి మాట్లాడుతూ భూముల్లో గ్రావెల్ తవ్వితే సహించం అని 350 ఎకరాలకు పట్టాలు, 1బి అడంగల్ త్వరలో ఇస్తున్నామని ఈభూములు కాపాడు కోవాలని మా వంతు సహకరిస్తామనిఎవరిని భూముల్లోకి రానివ్వద్దని తహశీల్దార్ తెలిపారు.ముక్కు గోపాల్, ముక్కు శ్రీనివాసులు, దాసు, లక్ష్మయ్య,ముక్కు మోహన్‌రావు, రామచంద్రయ్య,సౌభాగ్యమ్మ పాల్గొన్నారు.

## శ్రీ రాఘవేంద్ర స్వామి పల్లకి సేవలో పాల్గొన్న ఎమ్మెల్యే



**కావలి, నవంబర్ 21, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా,మంత్రాలయంలో శ్రీ రాఘవేంద్ర స్వామి దేవస్థానం నందు శుక్రవారం నిర్వహించిన పవిత్ర పల్లకి సేవా కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి పాల్గొని స్వామివారికి తలనీలాలు సమర్పించి స్వామివారి సన్నిధిలో భక్తి శ్రద్ధలతో జరుగిన పల్లకి సేవ లో భక్తులతో కలిసి స్వామివారి పల్లకిని మోసే సేవలో పాల్గొనడం జరిగింది.కావలి నియోజకవర్గ ప్రజలపై స్వామివారి కృప, కటాక్షం ఎల్లవేళలా ఉండాలని ప్రత్యేక పూజలునిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది. అనంతరం మంత్రాలయం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థ స్వామీజీని కలిసి వారి ఆశీస్సులు పొందడం జరిగింది.ఈ పవిత్ర పల్లకి సేవలో అధిక సంఖ్యలో భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో పాల్గొనడం జరిగింది.

## ఇందిరా కాలనీలో సమస్యలు తీర్చండి



**బిట్రగుంట నవంబర్ 21 ప్రభాతవార్త:** బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీలోని ఇందిరా కాలనీలోని సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. గత 45 సంవత్సరాల నుండి ఈ కాలనీ లో కొన్ని కుటుంబాలు నివసిసున్నాయి.ఈ కాలనీకి 40 సంవత్సరాల నుండి సరైన రోడ్డు లేదు, డ్రైనేజ్ , పైపులైను లేదు. ఇటవల ఈమధ్య జలజీవన్ పైప్ లైన్ వేశారు అంత అంత మాత్రాన ఉన్న రోడ్డు వర్షాలు కురిసే టైం లో రోడ్డు మధ్య మార్గంలో పైపులైను వేశారు. రెండు చోట్ల పైప్ లైన్ టీ జాయింట్ దగ్గర లీకేజీ వస్తుందని. దీనివల్లఇంకా అధ్వానంగా రోడ్డు తయారు అయిందన్నారు.ఈ విషయం మండలస్థాయి అధికారులు కు తెలిపినా స్పందన లేదాన్నారు.ఈ మార్గంలో సంక్షేమ వసతి గృహల విద్యార్థులు కూడా అసౌకర్యం కు గురివుతున్నారు. విద్యార్థులు కూడా ఉన్నారు నడిచే దానికి చాలా ఇబ్బందికరంగా ఉంటుంది అని తెలిపారు. దీనిపైన ఇప్పటికైనా ఉన్నతదికారులు స్పందించాలని అల్ ఇండియా మానవ హక్కుల సంఘం జిల్లా కార్యదర్శి బత్తుల. రవిచంద్ర కోరారు.

## కుష్టు వ్యాధి ముందస్తు గుర్తింపే లక్ష్యం



**దగదర్తి, నవంబర్ 21, ప్రభాతవార్త** రాష్ట్ర వ్యాప్తంగా 17వ తేదీ నుండి 30వ తేదీ వరకు ఇంటింటికి తిరిగి కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే లక్ష్యంగా ఆశా కార్యకర్తలు ఆరోగ్య కార్యకర్తలు పని చేయాలని జిల్లా అదనపు వైద్య, ఆరోగ్యశాఖ అధికారి (లెప్రసీ, ఎయిడ్స్, టీబీ) డాక్టర్ షేక్ ఖాదర్ వలీ పేర్కొన్నారు. శుక్రవారం రోజు దగదర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. దగదర్తిలో జరుగుతున్న లెప్రసీ సర్వేని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరీరంపై అనుమానస్పద మచ్చలున్న వారిని గుర్తించాలని, అవసరమైతే వైద్యాధికారికి సిఫార్సు చేయాలని సూచించారు. ఇంటి గోడలపై మార్కింగ్ విషయంలో తప్పిదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎల్‌సీడీసీ కార్యక్రమాన్ని క్రమ పద్ధతిలో నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అఖిల్, ఎన్.కొండారెడ్డి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, ఆరోగ్య సిబ్బంది, కల్పన, రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు నరసాపురం విద్యార్థులు



**ఇందుకూరుపేట, నవంబర్ 21, ప్రభాతవార్త** ఇందుకూరుపేట మండలం, నరసాపురంలోని ఎంవీఆర్ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పామాంజి జ్యోతి 10వ తరగతి, కంజీంగారిపావని 9వ తరగతి విద్యార్థులు రాష్ట్ర అథ్లెటిక్స్ పోటీలకు జిల్లా నుంచి పాల్గొనున్నారు. వీరు ఈనెల 5వ తేదీ నెల్లూరు ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో జరిగిన అథ్లెటిక్స్ పోటీలలో పామాంజి జ్యోతి 400 మీటర్లలో ప్రథమ స్థానం, ట్రిపుల్ జంప్‌లో ప్రథమ స్థానం సాధించింది. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎన్నికైంది. అలాగే కంజీం పావని 200 మీటర్లలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎన్నికైంది. వీరు నవంబర్ నెల 23,24వ తేదీలలో వినుకొండలోని లయోలా పాఠశాలలో జరుగు రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌లో పాల్గొంటారు. వీరికి ఈ రోజు పాఠశాలలో అభినందన సభ జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.నాగేశ్వరరావు, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు షేక్ ముజీర్, పాఠశాల సిబ్బంది అభినందనలు తెలియజేసి రాష్ట్ర స్థాయిలో విజయం సాధించాలని ఆశీస్సులు అందించారు.

## నెల్లూరు రూరల్‌లో పార్కుల అభివృద్ధికి పెద్దఎత్తున చర్యలు



**నెల్లూరు రూరల్, నవంబర్ 21, ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 30వ డివిజన్ ఏవీకే ఎస్టేట్ లోని పార్కును టీడీపీ నాయకుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి నేడు సందర్శించారు. చంద్రన్న పార్కుల బాట కార్యక్రమంలో భాగంగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రత్యేక చొరువతో పార్కుల సంరక్షణ, అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలను ఆయన ఈ సందర్భంగా వివరించారు. నియోజకవర్గంలోని 26వ డివిజన్‌లలో మొత్తం 18 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న 400 కోట్ల రూపాయల విలువ కలిగిన ప్రభుత్వ పార్కుల భూమిని కబ్జాదారుల నుండి రక్షించేందుకు 7 కోట్ల రూపాయల వ్యయంతో ప్రహరిగోడ నిర్మించామని తెలిపారు. అదేవిధంగా పార్కుల హరితీకరణలో భాగంగా మొత్తం 35 లక్షల రూపాయలతో 2,370 మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించామని, అందులో ఇప్పటికే 1900 మొక్కలు నాటడం జరిగిందని గిరిధర్‌రెడ్డి పేర్కొన్నారు. నాటిన ప్రతి మొక్కను స్థానిక ప్రజలంతా బాధ్యతగా సంరక్షించాలని, పార్కుల అభివృద్ధికి వాకర్స్ అసోసియేషన్, రెసిడెన్షియల్ వెల్ఫేర్ సంఘాలు, ప్రజా సంస్థలు చురుకుగా పాల్గొనాలని ఆయన సూచించారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావిస్తున్న కూటమి ప్రభుత్వం ప్రజల కోసం నిరంతరం పని చేస్తోందని, ఇంత మంచి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ప్రజల్లో ఎల్లప్పుడూ ఉండే రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆశీర్వాదాలు అందరికి ఉండాలని గిరిధర్‌రెడ్డి ఆకాంక్షించారు క్లస్టర్ ఇన్‌చార్జి మన్నేపల్లి రఘు, కో- క్లస్టర్ ఇన్‌చార్జి పల్నాటి మస్తాన్ నాయుడు, 30వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు అత్తివరపు యానదయ్య, టీడీపీ నాయకులు దొమ్మరాజు ఓబుల్‌రాజు, షేక్ అస్లాం, తురక కృష్ణ, తురక ఆనందంరావు, కర్ణాల సుబ్బారావు, బంకాపూరి రాజేష్, ఆకునూరి అజయ్ కు మార్, ప్రభావతి, నాగేశ్వరరావు, వంశీ, అట్లా విజయ్‌రెడ్డి, ఓరుపల్లి శ్రీనివాసులురెడ్డి, ఓరుపల్లి శ్రీధర్‌రెడ్డి, సిద్దాని, విక్రమ్, నసీర్ భాషా, అహ్మద్, నవీన్ రెడ్డి, షాహుల్, రాముడు, ఢిల్లీ బాబు, పెంచల్ ప్రసాద్, కొండూరు మహేష్, రమేష్, రాకేష్, జనసేన నాయకులు కరీం, బీజేపీ నాయకులు సుబ్బారావు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## శాశ్వత ఆధార్ సెంటర్ ప్రారంభం



వింజమూరు, నవంబర్ 21, ప్రభాతవార్త వింజమూరు ఎంపీడీవో కార్యాలయ సముదాయ భవనంలో సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శాశ్వత ఆధార్ కేంద్రాన్ని ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కోరారు. మండల ప్రజలకు ఎంతో మేలుగా ఉంటుందని ఆయన తెలిపారు.

## పంచాయతీ అధికారులపై మండిపడుతున్న గమల్లపాలెం వాసులు





తోటపల్లి గూడూరు, నవంబర్ 21 ప్రభాతవార్త మండలంలోని పేడూరు గమల్లపాలెం రామాలయం పరిసరాల్లో ఉన్న ఉప్పలాయి కాలువ పూడకతీతకు నోచుకోకపోవడంతో దుర్వాసన, దోమల బెడదలతో స్థానికులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇళ్ల ముందు నుంచి వెళ్లే డ్రైన్లు చెత్తతో పూర్తిగా మూసుకుపోవడంతో వర్షకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారిందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు.

– గ్రామస్తుల మాటల్లో పూడికతీత, శుభ్రత వంటి మౌలిక పనులు చేయాల్సిన స్థానిక పంచాయతీ, సాగునీటి సంఘాలు పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయంటున్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కాలువలను శుభ్రపరచాలని ఎన్నిసార్లు కోరినా, అధికారులు స్పందించకపోవడంతో సమస్య రోజురోజుకూ ముదురుతోందని వారు ఆరోపిస్తున్నారు. పంచాయతీ తీర్మానం చేసి ఉపాధి హామీలో పనులు చేర్చాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, పంచాయతీ కూడా పట్టించుకోకపోవడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి దారితీసింది. "మన ఇబ్బందులు అధికారులకు కనిపించడం లేదా? ఇంటి ముందే నీరు నిలిచిపోయి, దుర్గంధం వల్ల పిల్లలు, పెద్దలు నిద్రపట్టకుండా రోజులు గడుపుతున్నాం. కనీసం ఇప్పుడు స్పందించాలి" అంటూ కాలనీవాసులు మీడియా ద్వారా తమ వేదనను వ్యక్తం చేస్తున్నారు.

– తక్షణమే స్పందించి..ఉప్పలాయి కాలువకు పూడికతీత చేయడం, ఇళ్ల ముందు మూసుకుపోయిన డ్రైన్లను శుభ్రపరచడం, గ్రామంలో శుభ్రత పరిస్థితిని పర్యవేక్షించే ప్రత్యేక బృందాన్ని నియమించడం వంటి చర్యలు తీసుకోవాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు. ప్రజల ఆశ ఒక్కటే –"మా సమస్యలు చూడండి.. మాకు ఊరట కల్పించండి.

## నరుకూరులో అధిక రేట్లకు యూరియా అమ్ముతున్నారా?





**తోటపల్లి గూడూరు, నవంబర్ 21, ప్రభాతవార్త** యూరియా సరఫరాపై ప్రభుత్వం ఆంక్షలు విధించడంతో, తోటపల్లి గూడూరు మండలంలోని నరుకూరు సహా పలు గ్రామాల్లో రైతుల్లో తీవ్ర ఆవేదన చెలరేగింది. ప్రభుత్వ నిర్ణయాన్ని ఆసరాగా చేసుకుని, మండలంలోని నరుకూరు పరిసర ప్రాంతాల్లోని కొన్ని పురుగుమందుల దుకాణాలు యూరియా బస్తాలపై అధిక రేట్లు కమ్ముతున్నారన్న గుసగుసలు గ్రామాల్లో వ్యాప్తి చెందుతున్నాయి. మామూలుగా యూరియా బస్తా ధర రూ.260.50గా నిర్ణయించగా, కొన్ని చోట్ల రూ.300 నుండి రూ.350 వరకు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రైతు భరోసా కేంద్రాల్లో కూడా అదనంగా రూ.20 చొప్పున తీసుకుంటున్నారన్న చర్చలు ప్రజల్లో ఊపందుకుంటున్నాయి. ఇలాంటి అనుమానాస్పద లావాదేవీలు కొన్ని రైతుబంధు సెంటర్లలో కూడా చాటుమాటుగా జరుగుతున్నాయన్న మాటలు రైతుల మధ్య గుసగుసలుగా మారాయి. రైతుల గుసగుసలే అయినా, పరిస్థితి ఆందోళన కలిగించేలా ఉందని ప్రజలు భావిస్తున్నారు. యూరియా వంటి కీలక ఎరువుపై అధిక రేట్లు కమ్మడం 1985 చట్టం ప్రకారం 6ఏ కేసు నమోదుకు కారణమవుతుందని రైతులు గుర్తు చేస్తున్నారు. అధికారులు ఈ అంశంపై దృష్టి పెట్టి, రైతులకు న్యాయం చేయాలని ప్రజల్లో ఆకాంక్ష వ్యక్తమవుతోంది.

## వేళలు తప్పక పాటించాలి



**కోవూరు, నవంబం21 ప్రభాతవార్త :** రేషన్ డీలర్లు షాపుల వేళలను తప్పక పాటించాలని తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య అన్నారు. కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాల డీలర్లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. మాట్లాడుతూ ప్రతి షాపు ప్రభుత్వం నిర్దేశించిన వేళలు పాటించడమే కాకుండా సకాలంలో కార్డుదారులకు సరుకులు అందించాలన్నారు. 65 సంవత్సరాలు దాటిన వృద్ధులకు వారి ఇంటి దగ్గరకు వెళ్లి సరుకులు అందించాలన్నారు. ఎక్కడైనా కార్డుదారులను ఇబ్బందులు పెట్టినట్లు తమ దృష్టికి వస్తే అటువంటి డీలర్లపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి నెల నిర్వహించే ఈ డీలర్ల సమావేశాలకు ప్రతి డీలర్ తప్పక హాజరు కావాలన్నారు. ఈ సందర్భంగా సీఎస్‌డీటీ బాలకోటమ్మ డీలర్లకు పలు సూచనలు చేశారు. ప్రతి షాపులో ఫ్లెక్సీ, బోర్డు, స్టాక్ వివరాలు తప్పక ఉండాలన్నారు. ఈ సమీక్షలో సీనియర్ అసిస్టెంట్ శ్రీనాథ్, తదితరులు ఉన్నారు.

## క్లాప్ మిత్రలు ప్రత్యేక దృష్టి పెట్టాలి



**కోవూరు, నవంబం21 ప్రభాతవార్త :** గ్రామాలు స్వచ్ఛ గ్రామాలుగా మారేందుకు క్లాప్ మిత్రలు ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామ పంచాయతీ పరిధిలోని చెత్త నుంచి సంపద కేంద్రంలో శుక్రవారం మండలంలోని అన్ని పంచాయతీలకు సంబంధించిన క్లాప్ మిత్రలకు ఒక రోజు శిక్షణా శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి క్లాప్ మిత్ర వారికి కేటాయించిన విధులు, బాధ్యతలకు సక్రమంగా నిర్వహించాలన్నారు. తడి చెత్త పొడి చెత్త రూపంలో వేరువేరుగా తీసుకువచ్చి ఈ చెత్త నుంచి సంపద కేంద్రంలో వాటిని వేరువేరుగా ఏర్పాటు చేయాలన్నారు. వీటి ద్వారా రైతులకు ఉపయోగపడే ఎరువులను ఉత్పత్తి చేయడం జరుగుతుందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రమీలమ్మ, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు పలు సూచనలు చేశారు.

## విధి నిర్వహణలో అంకితభావమే రమేష్



**కోవూరు, నవంబం21 ప్రభాతవార్త :** ట్రాన్స్‌కో శాఖలో 11 సంవత్సరాలుగా పనిచేసి విధి నిర్వహణలో అంకితభావం చూపుతూ అటు ప్రజలు, ఇటు రైతుల మన్ననలు పొందిన రమేష్ బాబును ఆదర్శంగా తీసుకోవాలని ట్రాన్స్‌కో ఎస్ఈ రాఘ వేంద్రం అన్నారు. కోవూరులోని పీవీఆర్ కళ్యాణ మండపంలో శుక్రవారం ఇనమడుగు సబ్‌స్టేషన్‌లో ట్రాన్స్‌కో ఏఈగా పనిచేస్తున్న రమేష్‌బాబు పదోన్నతిపై డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా పుట్టపర్తి ట్రాన్స్‌కోకు బదిలీ అయినే సందర్భాన్ని పురస్కరించుకుని అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాన్స్‌కో శాఖకు మంచి పేరు తెచ్చేలా రమేష్ చొరవ చూపారన్నారు. ఇనమడుగు సబ్‌స్టేషన్ పరిధిలో ఎక్కడా కూడా ప్రజల నుంచి విద్యుత్ ఫిర్యాదులు రాకుండా ఎక్కడికక్కడ వాటిని పరిష్కరించేలా చొరవ చూపారన్నారు. అందుకు అతనికి పదోన్నతి వచ్చిందన్నారు. ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రమేష్ చౌదరి మాట్లాడుతూ పదోన్నతి పొందిన రమేష్ ముక్కు సూటి మనిషి అని, తనకు ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. ట్రాన్స్‌కో డీఈ మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా ఇనమడుగు సబ్‌స్టేషన్‌లో ట్రాన్స్‌కో ఏఈగా పనిచేస్తూ అందరి మన్ననలు పొందిన రమేష్ పదోన్నతికి అర్హుడన్నారు. పుట్టపర్తిలో కూడా మంచి పేరు తెచ్చుకుని మరలా నెల్లూరుకు రావాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో డీఈ సతీష్, పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సునీల్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, తదితరులు పలు సూచనలు చేశారు. అనంతరం భారీ గజమాలతో శాలువా కప్పి సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో డివిజన్ పరిధిలోని విద్యుత్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా తీసుకురావాలి



**కోవూరు, నవంబం21 ప్రభాతవార్త :** క్లాప్ మిత్రలు ప్రజలు ఇచ్చే చెత్తను తడిచెత్త, పొడి చెత్తను వేరువేరుగా తీసుకురావాలని డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో క్లాప్ మిత్రలకు ప్రజల నుంచి చెత్తను ఏ విధంగా సేకరించాలి.. వాటిని ఏ విధంగా సంపద కేంద్రంలో వేరువేరు చేయాలని అనే అంశంపై ప్రాక్టికల్ రూపంలో వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు కూడా చెత్తా చెదారాలను ఎక్కడంటే అక్కడ పడవేయకుండా మీఇంటికి వచ్చే క్లాప్ మిత్రలకు తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా అందజేయాలన్నారు. సర్పంచ్ దామెర్ల ప్రమీలమ్మ, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, క్లాప్ మిత్రలు ఉన్నారు.

## విపత్తు నిర్వహణపై రెడ్ క్రాస్ అవగాహన



**కావలి, నవంబర్ 21, ప్రభాతవార్త:** కావలి పాతవూరులోని పురపాలక సంఘ ఉన్నత పాఠశాల నందు జూని యర్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో విద్యార్థులుకు విపత్తు సం సిద్దత,నిర్వహణపై విద్యార్థులకు శుక్రవారం అవగాహన కల్పించడం జరిగింది.పాఠశాల ప్రధానోపాధ్యాయిని యం. సుజాత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా ఫీల్డ్ ఆఫీసర్ సుందరరాజు అనుకోకుండా జరిగిన ప్రమాదాలలో గాయపడిన వారికి ప్రాథమిక చికిత్స, హాస్పిటల్ కు సురక్షితంగా తరలించడంపై అవగాహన కల్పించడం జరిగింది.కావలి రెడ్ క్రాస్ పాలకమండలి సభ్యుడు,జూనియర్ రెడ్ క్రాస్ అడ్వైసర్ బెజవాడ ప్రసన్నకుమార్ మాట్లాడారు విద్యార్థులు జూనియర్ రెడ్ క్రాస్ లో సభ్యులుగా చేరి సేవ, ఆరోగ్యం, అంతర్జాతీయ స్నేహంలపై శిక్షణ పొందాలని తెలియజేశారు.తద్వారా ఉత్తమ పౌరునిగా,సమాజ ప్రేమి కునిగా,ప్రాణ రక్షకునిగా జీవించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కావలి రెడ్ క్రాస్ పాలకమండలి సభ్యులు,విపత్తు నిర్వహణ విభాగం కన్వీనర్ జనిగర్ల మనోహర్,పాఠశాల జూనియర్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ కెబి.కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చెంచులక్ష్మిపురంలో స్పెషల్ శానిటేషన్ ప్రోగ్రాం



**బిట్రగుంట నవంబర్ 21 ప్రభాతవార్త :** బోగోలు మేజర్ పంచాయతీ లోని చెంచులక్ష్మిపురం లో శుక్ర వారం స్పెషల్ శానిటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం పాల్గొని దగ్గరఉండి స్వయంగా పర్యవేక్షించారు.










## సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డికి ఘన సన్మానం



**సంగం నవంబర్ 21 ప్రభాతవార్త** సంగం మండలం వెంగారెడ్డిపాళెం సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డిని జెండాదిబ్బ తెలుగుదేశం పార్టీ ఇ నాయకులు ,కార్యకర్తలు ఘనంగా సన్మానిం చారు.ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన సం దర్భంగా ఆనం ప్రసాద్‌రెడ్డిని కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. సంగం మండల తెలుగుయువత ప్రధాన కార్యదర్శి నెల్లూరు పెంచలయ్య, సంఘం మండలం బిసిసెల్ అద్యక్షులు కందుకూరు నాగరాజ్ గ్రామ మైనార్టీ అద్యక్షులు ఎస్‌కె షఫి,టిడిపి కార్యకర్త ఎస్‌కె గౌస్ ఘనంగా సన్మానించారు అలాగే జెండాదిబ్బ మాజీ సర్పంచ్ పర్వతాల వెంకటరత్నం, సంగం మండలం ఎస్‌సి సెల్ నాయకులు తాళ్లూరు కిషోర్, మండల కార్య నిర్వాహణాధిక నెల్లూరు చిన్న, బిసిసెల్ ప్రధాన కార్యదర్శి కోసూరు ఈశ్వరయ్య, అత్తిపాటి కిష్టయ్య తదితరులు పాల్గోన్నారు.

## ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా విద్యార్థులకు టిడిపి నాయకుల చేయూత

ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి
అన్ని దానాలలో కెల్లా విద్యాదానం
గొప్పదన్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆశయం అభినందనీయం
విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమన్నది
ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారి ఆకాంక్ష
విపిఆర్ విద్య ద్వారా వేలాది మందికి ఉచితంగా
విద్యాదానం చేస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్నారు.
టిడిపి సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి



**కోవూరు, నవంబం21 ప్రభాతవార్త :** ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కోవూరు నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు అండగా నిలిచేందుకు టీడీపీ సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి ముందుకు వచ్చారు. నెల్లూరు నగరం మా గుంట లేఔట్ లోని ఆయన నివాసంలో నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠ శాలలో 10 తరగతి చదివే విద్యార్దినీ విద్యార్థుల పరీక్ష ఫీజులకు సంబంధించి 2 లక్షల 96 వేల రూపాయలు ఆయన మండల విద్యాశాఖ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా కోడూరు కమలాకర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీశైలం మల్లన్నకు బంగా రు రథ బహుకరణ, శ్రీ పుట్టపర్తి సాయిబాబా వారి పాదుకలను జిల్లా ప్రజల సంద ర్శనకు తీసుకు రావడం, లక్ష దీపోత్సవ నిర్వహణ లాంటి వేమిరెడ్డి దంపతుల ఆ ధ్యాత్మిక సేవలను కొనియాడారు. ఆస్తి అంతస్తుల కన్నా చదివే ముఖ్యమన్న ఎమ్మె ల్యే ప్రశాంతి రెడ్డి ఆశయాలకు అనుగుణంగా ఆమె జన్మదినం సందర్భంగా 10 తరగ తి చదివే విద్యార్థుల ఫీజులు చెల్లించే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. విపిఆర్ విద్య పేరుతో ఎంతోమందికి విద్యాదానం చేస్తున్న ఆమె సేవా కార్యక్రమాల స్ఫూర్తిగా విపిఆర్ అభిమానుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు కోడూరు కమ లాకర్ రెడ్డి గారు పేర్కొన్నారు. 10 వ తరగతి విద్యార్థుల పరీక్ష ఫీజు చెల్లింపు పెద్ద మొత్తం కానప్పటికీ వేమిరెడ్డి దంపతుల సేవా కార్యక్రమాలలో తాము భాగస్వా ములు ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని తలపెట్టామన్నారు. కష్టపడి చదివి 10 వ తరగ తిలో ఉత్తమ ఫలితాలు సాధించి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కలను సాకారం చేయాలని ఆయన ఈ సందర్భంగా ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో బుచ్చి మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ, కోవూరు, ఇందుకూరుపేట, కొడవలూరు, విడవలూరు, బుచ్చిరెడ్డి పాళెం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, నాప వెంకటేశ్వర్లు నాయుడు, ఏటూరి శ్రీహరి రెడ్డి, గుత్తా శ్రీనివాసరావు, చేనేత సంఘ రాష్ట్ర నాయకులు కె వి శేషయ్య, టిడిపి నాయకులు ఇంత మల్లారెడ్డి, మోర్ల మురళి తదితరులు

## నేడు రక్తదాన శిబిరాలు



**కోవూరు, నవంబం21 ప్రభాతవార్త :** కోవూ రు ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మెంబర్ వేమి రెడ్డి ప్రశాంతిరెడ్డి జన్మదినాన్ని పురస్క రిం చుకుని శనివారం కోవూరులోని పీవీఆర్ క ళ్యాణ మండపంలో రక్తదాన శిబిరం, ఉ చిత క్యాన్సర్ పరీక్షలు, ఉచిత వైద్య శిబి రాలు తెలుగు యువత ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్నట్లు పట్టణ పార్టీ అధ్యక్షుడు ఇంతా మల్లారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పూ ర్తిస్థాయిలో విజయవంతం చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు, యువతకు, అభిమానులకు పిలుపునిచ్చారు. అదేవిధంగా ఇనమడుగు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల పార్టీ అధ్య క్షుడు కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంపీటీసీ సభ్యులు సునీల్‌రెడ్డి తెలిపారు. పెద్ద ఎత్తున నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## కలెక్టరేట్‌లో కారుణ్య నియమకాలు



**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 21, ప్రభాతవార్త** కారుణ్య ని యామకం ద్వారా ముగ్గురికి ఉ ద్యోగావకాశాలు కల్పిస్తూ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఉత్తర్వు లను అందించారు. శుక్రవారం కలెక్టర్ వారి చాంబర్‌లో ము గ్గురు మహిళలకు నియామక ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ అం దించారు. కేసంధ్య అనుమహిళ ను విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ గ్రేడ్ 2గా, కే. సునీలను వెల్ఫేర్ అండ్ ఎడ్యు కేషన్ అసిస్టెంట్, సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్, , జి వనితకు ఆఫీస్ సబారి నేట్, ఆర్జెడి ఇంటర్మీడియట్ విద్య శాఖలో ఉద్యోగాలు కల్పిస్తూ నియామక ఉత్తర్వులు అందించారు. విధుల పట్ల అంకితభావంతో ఉద్యోగ బాధ్య తలను నిర్వర్తించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ కార్య క్రమంలో డిఆర్ఓ విజయ్ కుమార్, కలెక్టరేట్ ఏవో తుమ్మా విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు జడ్పీ సీఈవోగా శ్రీధర్ రెడ్డి నియామకం



**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 21, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు శుక్రవారం నెల్లూరు జిల్లా పంచా యతీ అధికారిగా విధులు నిర్వహిస్తున్న శ్రీధర్ రెడ్డిని పదోన్నతులు కల్పిస్తూ నెల్లూ రు జిల్లా జడ్పీ సీఈవోగా బాధ్యతలు ఇవ్వ డంజరిగింది. ఈ మేరకు శనివారం ఆయన సీఈవోగా బాధ్యతలు స్వీకరించనున్నారు.

## పోలీస్ పెట్రోల్ బంక్‌కు స్థల పరిశీలన



**కోవూరు, నవంబం21 ప్రభాతవార్త :** కోవూరులోని తా లూకా ఆఫీస్ సమీపంలో ఉ న్న పోలీస్ శాఖకు సంబం ధిం చిన స్థలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటుకు మంజూరు రాగా.. దానికి సంబం ధించి న మ్యాప్‌ను శుక్రవారం కోవూరు తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య నిశిత పరిశీలన చేపట్టారు. పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసేందుకు అవసరమైన స్థలాన్ని ఈ సందర్భంగా అధికారులు గుర్తించారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ రమేష్ గౌడ్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, ఉన్నారు.

## కలెక్టరేట్‌లో ఎంప్లాయిస్ గ్రీవెన్స్

### - ఉద్యోగస్తులు నుండి అర్జీలు స్వీకరించిన కలెక్టర్ శుక్ల



**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 21, ప్రభాతవార్త** శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ఎంప్లాయిస్ గ్రీవెన్స్ డేను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని 22 మంది ఉద్యోగస్తులు వారి వారి సమస్యలకు సంబంధించిన అర్జీలను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మరియు జాయింట్ కలెక్టర్ ఎం. వెంకటేశ్వర్లుకు అందజేశారు. ప్రతి ఉద్యోగస్తునితో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ వారితో ప్రత్యేకంగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యోగస్తులు కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


































## నాకు స్ఫూర్తి కావలి ఎమ్మెల్యే ఆయన అడుగుజాడల్లో పయనిస్తా



**కావలి, నవంబర్ 21, ప్రభాతవార్త:** కావలి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి నాకు స్ఫూర్తి అని ఆయన అడుగుజాడల్లో పయనించి కావలి ఆర్యవైశ్య సంఘాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తానని కావలి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తటవర్తి రమేష్ తెలియజేశారు. తటవర్తి రమేష్ జన్మదిన వేడుకలు కావలి పట్టణంలోని కోదండరామ స్వామి కళ్యాణమండపం నందు శుక్రవారం ఘ నంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు ,ఆర్యవైశ్య ప్రముఖులు,కూటమి నాయకులు పాల్గొని తట్టవర్తి రమేష్ ని దృశ్యాలవాలతో పూలమాలలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.అనంతరం పలు సేవా కార్యక్రమాలను చేపట్టడం జరిగింది.కావలి అన్న క్యాంటీన్ నందు పేదలకు స్వీటు,హాట్ తో అన్నదానా న్ని నిర్వహించడం జరిగింది,మంగమూరు క్రాస్ రోడ్డు వద్ద ఉన్న భవాని ఎడ్యు కేషనల్ ట్రస్ట్ ఆదరణ కేంద్రం నందు రైస్ బ్యాగులు,డ్రై ఫ్రూట్స్,బిస్కెట్లు పంపిణీ చేయడం జరిగింది.అల్లూరు లోని పిల్లల ఆశ్రమం నందు రెండు వేల మందికి స్వీటు,హాట్ తో అన్నదానం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా తట్టవర్తి రమేష్ మాట్లాడారు కావలి లో పుట్టడం నా పూర్వజన్మ సుకృతం అని నాపైన చూపుతున్న అభిమానం మరువలేనిదని తెలియజేశారు. కావలి మం డల ఆర్యవైశ్యులకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని తెలియజేశారు.కావలి ఎమ్మె ల్యే దగుమాటి కావలి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనే అగ్రగా మిగా ఏ విధంగా తీర్చి దిద్దుతున్నారో ఆ విధంగా కావలి మండల ఆర్యవైశ్య సంఘాన్ని తీర్చిదిద్దడం జరుగుతుందని తెలియజేశారు.కావలి ఎమ్మెల్యే దగ్గు బాటి ఆశీస్సులతో కావలి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా బాధ్య తలను చేపట్టడం జరిగిందని తెలియజేశారు.రానున్న రోజుల్లో కూడా మరెన్నో సేవా కార్యక్రమాలను చేపట్టేందుకు భగవంతుడు శక్తిని ప్రసాదించాలని కోరారు ఇటీవల జరిగిన ఆర్యవైశ్య సమారాధన కార్యక్రమానికి ఎన్ని పనులు ఉన్న విచ్చేసిన పెనుగొండ పీఠాధిపతులు బాల స్వామీజీకి, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆర్యవైశ్యులకు,సహకరించిన కావలి మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు,కావలి మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

